# కూలీ రేట్లు - ఒప్పందాలు - బాధ్యతలు

**కార్మికులారా -**

రోడ్లు భవనాలు నిర్మాణంలో కనీసవేతనాల చట్టం రూ. 18.70 రోజు కూలీ ఇప్పించ వలసిందిగా ప్రాజెక్టు ఆఫీసర్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ. సబ్ కలెక్టర్ రంపచోడవరం వారిని కోరాము. ఈ కూలీ అక్టోబర్ 1988 నుండి అమలు జరగవలసి ఉంది. ఏజెన్సీలో ఈ పనులు ఎక్కువ చేయించేది గిరిజనాభివృద్ధి సంస్థ. వారి పనులు చేపట్టే కాంట్రాక్టర్లు కనీస వేతనాలు అమలు పరచేటట్లు చూడడం ఐ.టి.డి.ఎ. బాధ్యత. వారు తమ బాధ్యతను గర్తించాలని చేసే ప్రయత్నంలో భాగమే ఈ కరపత్రం.

గత నాలుగైదేండ్లుగా వివిధ సంఘాలు ప్రయత్నాల వల్ల కూలీ ప్రతి సంవత్సరం పెరుగుతున్నది. ఇది ప్రభుత్వ నిర్ణయించిన కనీస వేతనాలతో పోలిస్తే ఈ పెరుగుదల చాలా చోట్ల తక్కువగా కనిపిస్తున్నది. పనులు చేయించు కోవడంలో క్రింది ఉద్యోగుల (కాంట్రాక్టర్ల) భూములు మినహాయింపుల గూర్చి చెప్పనక్కరలేదు. అసలు కనీస వేతనాల చట్టం ప్రకారం కలప, వెదురు మొదలైన పనులలో పనివారి కూలీ 1984 జనవరి 2 ప్రభుత్వం గెజెట్ ద్వారా ప్రకటించింది. ఈ రేట్లు సవరించడానికి ప్రతిపాదనలను 1987 మార్చి 5న వివిధ ట్రేడ్ యూనియన్లకు, అటవీశాఖ వగైరాలకు పంపింది. కాని ప్రతిపాదనలు మీద తుది గెజెట్ ప్రకటన ఇంతవరకు చేయలేదు. అసలు ఈపాటికి 1990 సంవత్సరానికి మరోసారి కనీస వేతనాలను సవరించవలసి ఉండగా ఇంతవరకు 1987 ప్రతిపాదనలనే 'ఛాయ పరచక' పోవడం విచారకరం. ఏ వర్గమూ ఈ విషయం పట్టించుకోలేదు.

సబ్‌కలెక్టర్‌గారి సాయంతో కనీసవేతనాలను గూర్చి ఇటీవల క్షుణ్ణమైన అధ్యయనం ప్రారంభించిన 'శక్తి' మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ డ్రాఫ్టు నోటిఫికేషన్ ఫైనల్ చేయించవలసినదిగా హైకోర్టు కోరింది. తీర్పు ఒక వారంలోగా ఇస్తారనుకున్నాము. కాని నాలుగు వారాలలో తేలుస్తామని కోర్టు చెప్పింది. (రిట్ పిటీషన్ 5033/99C ది. 11.4.1990)

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1 నాటికి అటవీశాఖలో కొత్త ఫారెస్ట్ షెడ్యూల్ రేట్లు అమలులో కొస్తాయి. ఇంకా పాత రేట్లే అమలులో ఉన్నాయి. అవి నెమ్మదిగా వచ్చే సీజన్‌కు బయట తీస్తారేమో.

కనీసవేతనాలలో ఒకరకమైన యూనిట్లు, అటవీశాఖ ఒకరమైన యూనిట్లు, పేపరుమిల్లు ఇంకో రకమైన యూనిట్లు పాటిస్తున్నందువల్ల వీటిని గుణించడం ఒక తీర్మానానికి రావడం కష్టంగా ఉంది. కార్మికశాఖ, అడవులలో పాటించే యూనిట్లను కనీసవేతనాలలో పొందుపరచాలి.

ఈ ప్రాంతంలో ఉన్న ఉన్నతాధికారిగా ప్రాజెక్టు ఆఫీసర్, అసంఘటితంగా, గందరగోళంగా ఉన్న ఈ కార్మికరంగం కనీసవేతనాలు, ప్రమాదాలకు పరిహారం, వైద్యసదుపాయం వీటి మీద శ్రద్ధ చూపవలసిఉన్నది. వీటిని గూర్చి శిక్షణాతరగతులను నిర్వహించాలి. కరపత్రాలు ప్రచురించాలి. మేజిస్ట్రేట్‌గా సబ్‌కలెక్టరుగారు ఈ చట్టాలను అమలుపరచవలసి ఉన్నది. ఈ విషయంలో మేము గమనించిన వివరాలు ప్రకటిస్తున్నాము.

| | 1984 జనవరి గెజిట్ ప్రకారం 1,000 వెదుళ్ళు నరుకుటకు కూలి | 1987 డ్రాఫ్టు ప్రకారం 1,000 వెదుళ్ళు నరుకుటకు కూలి |
|---|---|---|
| 1. ముల్లెం | | |
| 25 సెం.మీ పైన | 630=00 | 725=00 |
| 20 సె.మీ నుండి 25 సెం.మీ. | 520=00 | 660=00 |
| 15 సెం.మీ. నుండి 20 సెం.మీ. | 490=00 | 566=00 |
| 9 సెం.మీ. నుండి 15 సెం.మీ | 480=00 | 555=00 |
| 9 సెం.మీ. నుండి లోపు | 460=00 | 530=00 |
| 2. సాదనం. | | |
| 25 సెం.మీ. పైన | 590-00 | 680-00 |

| | | |
|---|---|---|
| 20 సెం.మీ. నుండి 25 సెం.మీ | 520-00 | 660-00 |
| 18 సెం.మీ. నుండి 20 సెం.మీ | 475-00 | 450-00 |
| 15 సెం.మీ. నుండి 18 సెం.మీ. | 475-00 | 560-00 |
| 12 సెం.మీ. నుండి 15 సెం.మీ. | 315-00 | 365-00 |
| 9 సెం.మీ. నుండి 12 సెం.మీ. | 265-00 | 305-00 |
| 9 సెం.మీ. నుండి తక్కువ | 190-00 | 220-00 |
| రోజు కూలి | 8-40 | 12-00 |

పేపర్ మిల్లు పనులలో స్టాక్ 50 కట్టలు, రెట్టకు 17 ముక్కలు, 50x17= 850÷ 4=213 వెదుళ్ళు ఒక వెదరు నాలుగు ముక్కలౌతుంది. 213 వెదుళ్ళ సరుకు సగటు కూలి రూ. 110-00

నరకాలి. ఒక స్టాకు అంటే 213 వెదుర్లు నరకటానికి 3 రోజులు పడుతుంది.

రోజుకూలీ రూ. 8.40 గ 3 రోజులు= రు. 25-20పై నరకు కూలీ ప్లస్ ముక్క సరుకు కూలీ రు. 110+25-20= 135-20 ఇంత తక్కువ రోజుకూలీకడితే 1984లో ముల్లెంకు నిర్ణయించిన రేట్లు ఇప్పడకి అమలు జరిగింది. 84లో లో సాదనం నిర్ణయించిన రేటు 87.88లో మాత్రమే అమలు జరిగింది. ఈ నడకతో 87 డ్రాప్టు ప్రకటిస్తే 1991. 92లలో గాని ఆ రేట్లు మనకు దక్కే ఆశలేదు.

ఫారెస్టువారి చిన్న సైజు వెదుళ్ళకు ఇచ్చె కూలీ ఇప్పటికి 84నాటి కనీసవేతనాల కంటే తక్కువ ఉంది.

**ఫారెస్టు షెడ్యూలు**

| | | |
|---|---|---|
| సాదనం 100 వెదుళ్ళ నరుకు కూలి | | |
| రేట్లు (F.S.R.) | | |
| 15 సెం.మీ. నుండి 18 సెం.మీ. | 44-00 | 49-00 |
| 12 సెం.మీ. నుడి 15 సెం.మీ. | 30-00 | 48-00 |
| 9 సెం.మీ. నుండి 12 సెం.మీ | 24-00 | 48-00 |
| 9 సెం.మీ. నుండి 9 సెం.మీ. | 16-50 | 46-00 |

ఈ చిన్న సైజు వెదురే ఎక్కువగా అడవిలో దిగుతుంది. 84లో నిర్ణయించిన కనీసవేతనాలను ఇప్పటికీ ఇవ్వకుండా అటవీశాఖ ఎగవేస్తున్నది.

## A.P.P. MILL రేట్లు

ఇంతకాలంగా అడవుల్లో కూలీలకు దక్కుతున్న కూలీ వివరాలు.

| | 1986 | 1987 | 1988 | 1989 | 1990 |
|---|---|---|---|---|---|
| మల్లెం1. స్టాకు | | | | | |
| నరుకుటకు | | | | 130-00 | 138-00 |
| పాదనం | 102-00 | 108-00 | | 116-00 | 123-00 |
| డ్రాపింగు | 18-00 | 20-00 | | 23-00 | 29-00 |
| కీబండ్లింగ్ | | | | | |
| 100 కట్టలు | | | | | |
| కూపులో | 11-00 | 12-00 | | 13-00 | |
| డిపోలో | 8-00 | 11-00 | | 11.50 | |
| రీస్టాకింగ్ | 4-00 | 6-00 | | 5-00 | |

| | | | | |
|---|---|---|---|---|
| లోడింగ్ | 60-00 | 70-00 | 80-00 | 85-00 |
| డిపో నుండి | | | | |
| డైరెక్టు | 65-00 | 74-00 | 80-00 | 90-00 |
| ఇంటర్ ట్రిప్పు | 35-00 | 45-00 | | |

కనీస వేతనాలు నిర్ణయించడానికి వ్యవధి అంటూ ఏమీలేదు. రోడ్లు, భవనాల కూలి 1984 ఏప్రిల్ 4. రేటును అక్టోబరు 1988లో సవరించారు. ఈ సవరించడం ఆయా వర్గాలు తీసుకువచ్చే వత్తిడిని బట్టి వెంటనే కొన్ని వర్గాలకు ఆలస్యంగా కొన్ని వర్గాలకు సవరిస్తారు. కార్మికశాఖ ప్రతిపాదించే రేట్లలో చాలా అవకతవకలున్నాయి. 87లో ఇవ్వబడిన కనీస వేతనం రు. 12-40. 84లో '-40. కానీ 88లో రోడ్లు భవనాలలో ఇచ్చిన కూలీ 18-70. ఇలా ఒకరికి తగ్గించి పెంచకుండా ముందుకు జరిగే చర్చల్లో పాల్గొని న్యాయం సాధించాలి. ఎవరు పట్టించుకోకపోతే తమకు తోచిన నిర్ణయాలు చేసే ప్రయత్నము ప్రజలమీద రద్దుతారు. కాబట్టి కనీసవేతనాల నిర్ణయం కార్మిక సంఘాలు చేసే వత్తిడినిబట్టి జరుగుతుంది. ముఖ్యమంత్రి అధ్యక్షతన నడిచే గిరిజనసంక్షేమ పరిషత్‌తో లేబరు కమీషనర్‌ను ఇంతవరకు చేర్చలేదు.

**ఎర్రమట్టి క్వారీలో ఇవ్వలసిన వేతనాలు ఇవి**

| | భూమిపైన | భూమి లోపల |
|---|---|---|
| రోజు కూలి+ భత్యం= మొత్తం | రోజు కూలి+ భత్యం=మొత్తం | |
| నైపుణ్యంలేని వారు | రు. 15-30+1-40= 16-70 | రు. 18-45+1-76= 20-21 |
| నైపుణ్యంగలవారు | రు. 23-75+2-10=25-80 | రు. 22-85+2-10= 24-95 |
| గుమస్తాలు | రు. 2-75+2-10=25-85 | రు. 28-15+2-62= 30-77 |

ఈ తేడాలు పట్టించుకోకుండా రోజు కూలి రు. 17 ఇస్తున్నారు. యూనిట్ల చొప్పున మట్టి తవ్వేవాళ్ళకు వారానికి వేసవిలో . నుండి 100 రు. మాత్రమే కూలి ముడుతున్నది. ఇది అక్రమం.

**రోడ్లు భవనాల నిర్మాణంలో ఇవ్వలసిన కూలి**

| | | |
|---|---|---|
| మేస్త్రికి | 18-70 | కూలి అక్టోబర్ 12, 1988 |
| .. మేస్త్రికి | 24-30 | నుండి అమలు జరగాలి. |

కాబట్టి సరియైన నిర్ణయాలు చేయించుకోవడంలో సామాజిక న్యాయం సాధించుకోవడంలో కార్మిక సంఘాలు కృషి చేయాలి. ఈ రెండు అంచెల పోరాటంలో ఏది నిర్లక్ష్యం చేసినప్పటికి అది యజమానులకే బిస్తుంది. తక్కువ కూలి వచ్చేవారు కనీసవేతనాల చట్టం క్రింద బకాయిగా, కూలి ఇప్పించమని సబ్‌కలెక్టర్‌కు, లేబర్ ఆఫీసరుకు ఫిర్యాదు చేస్తే వారు ఏడురెట్లు బకాయి ఇప్పిస్తారు. కార్మికశాఖ నిర్ణయించే రేట్లను అమలు జరపకపోతే కార్మికశాఖ చర్యతీసుకొంటుంది. కాని కలెక్టరు సూచించిన కూలిని అమలు చేసే యంత్రాంగం ఏమీలేదు. అటవీశాఖలో మేస్త్రీలు కనీసవేతనాలకోసం లేబరు కోర్టుకు వెళ్ళారు. పర్మినెంటు చేయమని వత్తిడి చేస్తున్నారు. కూలివాళ్ళను ఎందకు పర్మినెంట్ చేయరు? పర్మినెంట్ చేస్తారనే ఆశ ఉంటే అకూపుల పక్కన ఊళ్ళో కనీసం రెగ్యులర్‌గా వస్తారు. ఇది తీవ్రంగా పట్టుపట్టవలసిన విషయం.

ఇక్కడ పూర్తిగా బాహాటంగా ఐటిడిఎ పనులలో కూడా కనీసవేతనాల కంటే అందరికి తక్కు ఇస్తున్నారు. కాపట్టు ఆ మేరకు ఒప్పందాలు జరుగుతున్నాయి. కాబట్టి మనం ఐక్యతతో అధికారులతో పోరాడవలసి ఉన్నది. వారికి మిగతా శాఖల వారిని కూడ కనీస వేతనాల అమలు జరపాలని ఆదేశించే అధికారం, అమలు జరపకపోతే శిక్షించే అధికారం కూడా ఉన్నది. వారి అధికారాలను వారి వినియోగించాలి.

'శక్తి'

రంపచోడవరం.

"తమ శాఖలకు సంబంధించిన పనులలో కాంట్రాక్టర్లు, మిల్లులు కనీసవేతనాలు చెల్లించేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది, అధికారులది."

Kuli Ratlu